క్లుప్తంగా

వలలు తొలగించాలి

ములుగు: కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లాలోని ఆయా గ్రామ పంచాయతీ చెరువులు, చెక్ డ్యాంలు, ప్రాజెక్టులు, గిరిజన గ్రామాల సహకార సంఘాల ఆధ్వర్యంలో మత్స్యకారులు ఏర్పాటు చేసిన వలలను తొలగించాలని జిల్లా మత్స్యశాఖ అధికారి శ్రీపతి మంగళవారం ఒక ప్రకటనలో సూచించారు. వలల కారణంగా అలుగుమీదుగా బయటికి వెళ్లాల్సిన వరద నీటికి అడ్డు తగిన కట్టలకు ప్రమాదం ఏర్పడే అవకాశం ఉందని అన్నారు. ఆదేశాలను ఎవరైనా అతిక్రమిస్తే డీఆర్ఎఫ్(ప్రకృతి వైపరిత్యాల నిర్వహణ చట్టం 2005) మేరకు తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

గిరిజన విద్యార్థులపై నిర్లక్ష్యం



ఏటూరునాగారం: గిరిజన విద్యార్థులపై ఐటీడీఏ విద్యాశాఖ డిప్యూటీ డైరెక్టర్ పోచం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాడని తుడుం దెబ్బ జిల్లా అధ్యక్షుడు పులిసె బాలకృష్ణ ఆరోపించారు. మంగళవారం మండల కేంద్రంలోని ఐటీడీఏ ఆవరణలో సంఘ నాయకులు సమావేశంలో ఆయన మాట్లాడారు. గిరిజన విద్యావ్యవస్థను నిర్వీర్యం చేస్తున్న పోచంను వెంటనే సస్పెండ్ చేయాలన్నారు. ఊట్నూరు, భద్రాచలం ఐటీడీఏలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టుల్లో సీఆర్‌టీలతో భర్తీ చేశారని, కానీ ఏటూరునాగారంలో డీడీ మాత్రం జాప్యం చేసి చేతులు తడిపిన వారికి పోస్టులు ఇస్తున్నాడని ఆరోపించారు. ఏటూరునాగారం బెస్ట్ అవైలబుల్ స్కీం కింద ఎంపికైన విద్యార్థులకు ఇప్పటివరకు అడ్మిషన్లు చేయించలేదన్నారు. గతంలో పలుమార్లు సస్పెండ్ అయిన వైఖరిని మార్చుకొని ఐటీడీఏ డీడీ పోచంను బదిలీ చేయకుంటే ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ జిల్లా కమిటీ తీవ్రమైన ఉద్యమాలు చేయాల్సి వస్తుందని ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రాము, గొరబోయిన మోహన్ రావు, శ్యామ్, రాజేష్, సంతోష్ పాల్గొన్నారు.

స్వచ్ఛ భారత్



వాజేడు: వాజేడు పోలీస్‌స్టేషన్‌లో మంగళవారం స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. పోలీస్ స్టేషన్ ఆవరణలో ఉన్న గడ్డి, పిచ్చి చెట్లను తొలగించారు.

తహసీల్దార్ బదిలీ

మంగపేట: మల్టీజోన్ వ్యాప్తంగా తహసీల్దార్లను బదిలీ చేస్తు ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. మండల తహసీల్దార్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్న ఎంపెల్లి శ్రీనివాసులు భూపాలపల్లి జిల్లాకు బదిలీ అయ్యారు.

కలిసికట్టుగా ముందుకు సాగుదాం..



వాజేడు: ఆటో కార్మికులందరం కలిసికట్టుగా ముందుకు సాగుదామని టీఏడీయూ(తెలంగాణ ఆటో డ్రైవర్స్ యూనియన్) నాయకులు అన్నారు. ప్రపంచ ఆటో కార్మికుల దినోత్సవాన్ని సందర్భంగా మంగళవారం మండల పరిధిలోని జగన్నాథపురం జంక్షన్ వద్ద జెండాను ఎగురవేశారు. ప్రపంచ ఆటో కార్మికుల దినోత్సవం సందర్భంగా మండలంలో ఆటో యజమానులు ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ములుగు జిల్లా ఆటో యూనియన్ నాయకుడు నల్లె బోయిన సర్వేశ్వరరావు మాట్లాడుతూ.. మండలంలో ఆటో వాలాలకు సరైన అడ్డా లేదని అధికారులు అడ్డాను చూపించాలని కోరారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం



వెంకటాపురం(కె): మండల పరిధిలోని ఉప్పేడు వీరాపురం గ్రామ సమీపంలోని గోదావరి ఒడ్డున గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం మంగళవారం లభ్యమైంది. పోలీసుల కథనం ప్రకారం సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. గొల్లగూడెం గ్రామానికి చెందిన సమ్మయ్య అనే వ్యక్తి వ్యవసాయ పనులకోసం మంగళవారం ఉదయం వెళ్తుండగా గోదావరి పాయలో గుర్తు తెలియని మృతదేహం కనిపించడంతో పంచాయతీ కార్యదర్శి సంతోష్‌కు సమాచారం అందించారని తెలిపారు. పంచాయతీ కార్యదర్శి ఇచ్చిన సమాచారం మేరకు సంఘటన ప్రాంతానికి వెళ్లి మృతదేహాన్ని పరిశీలించినట్లు పేర్కొన్నారు. ఈ విషయంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

బాధిత కుటుంబాలను ఆదుకోవాలి



ములుగు రూరల్: మాట్లాడుతున్న ఎమ్మెల్యే సీతక్క

ములుగు రూరల్: వరద బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలని ఎమ్మెల్యే సీతక్క డిమాండ్ చేశారు. వరద బాధితులకు రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే సీతక్క నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ మేరకు మంగళవారం గోవిందరావుపేట మండల కేంద్రంలో సుమారు 300 కుటుంబాలకు 25 కేజీల బియ్యం, వంట నూనె, ఎల్లిగడ్డ, చీరలు, చెద్దర్లు అదజేశారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ వరద బాధితులకు ప్రభుత్వం డబుల్ బెడ్ రూం ఇళ్లను నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కూచనపల్లి రవళి, జిల్లా యూత్ అధ్యక్షుడు బానోత్ రవిచందర్, దాసరి సుధాకర్, మండల అధ్యక్షుడు పాలడుగు వెంకటకృష్ణ, శ్రీనివాస్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఏటూరునాగారం: జిల్లా వ్యాప్తంగా భారీ వర్షాలకు వరదల్లో గల్లంతయి మృతి చెందిన 16 మంది కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.10 వేల చొప్పున ములుగు ఎమ్మెల్యే సీతక్క ఆర్థిక సాయం అందించారు. మంగళవారం ఏటూరునాగారం మండల కొండాయి గ్రామానికి చెందిన 8 మంది బాధిత కుటుంబాలకు, అదేవిధంగా గోవిందరావుపేట మండలంకు చెందిన మిగతా బాధిత కుటుంబానికి ఒక్కొక్కరికీ పది వేల చొప్పున కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం అందజేశారు. అనంతరం సీతక్క మాట్లాడుతూ.. చనిపోయిన బాధిత కుటుంబాలకు ఒక్కొక్కరికీ రూ.25 లక్షలు, ఇళ్లు కూలీపోయిన నిరాశ్రులైన వారికి రూ.5 లక్షలు అందించాలన్నారు. అలాగే బూటారం గ్రామంలో నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఇర్సవడ్ల వెంకన్న, చిటమట రఘు, వావిలాల ఎల్లయ్య, ఆయూబ్, శ్రీనివాస్, గౌస్, వంగ పండ్ల రవి, సులేమాన్, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

మంగపేట: ఎమ్మెల్యే సీతక్క పిలుపు మేరకు కొండాయి వరద బాధితులకు కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో రూ.61,500 నగదు, 5 క్వింటాళ్ల బియ్యం మంగళవారం పంపిణీ చేసినట్లు ఆ పార్టీ అనుబంధ ఎస్టీసెల్ జిల్లా అధ్యక్షుడు, మండల ఇంచార్జి గుమ్మడి సోమయ్య తెలిపారు. మండల పార్టీ ఆధ్వర్యంలో సేకరించిన నగదు, బియ్యం కొండాయికి తీసుకువెళ్లి సీతక్కకు అందజేనట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఆపార్టీ జిల్లా నాయకులు సురెందర్, జగన్‌మోహన్‌రెడ్డి, పెద్ది నర్సింహారావు, కారుపోతుల నర్సయ్యగౌడ్, చాద మల్లయ్య, శ్రావణ్‌కుమార్, పవన్, జగదీష్, యానయ్య, బాలకృష్ణ, భగవాన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఏటూరునాగారం: నగదు అందజేస్తున్న సీతక్క

నిత్యావసర సరుకుల పంపిణీ



పస్రాలో సరుకులు అందిస్తున్న యూత్ సభ్యులు



ములుగు రూరల్: సీపీఎం ఆధ్వర్యంలో..

ఏటూరునాగారం: మండలంలోని కొండాయి, మల్యాల గ్రామాలకు చెందిన 160 మంది వరద బాధిత కుటుంబాలకు కెనరాబ్యాంక్ మేనేజ్మెంట్ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటి(సీఎస్ఆర్) లోభాగంగా నిత్యావసర వస్తువులను మంగళవారం మండల కేంద్రంలో ఆర్డీఓ సత్యపాల్‌రెడ్డికి అందజేశారు. వరద ముంపు బాధితులు పునరావాస కేంద్రాల్లో ఉండడంతో సరుకులను ఆర్డీఓకు అప్పగించినట్లు కెనరాబ్యాంక్ రీజనల్ మేనేజర్ వరంగల్ ఆర్ఓ 2 కేవస్ మాధవి తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ మేనేజర్ రిషి సౌరబ్, ఏటూరునాగారం బ్రాంచీ మేనేజర్ భూక్యా వీరు, ఆఫీసర్ ప్రియాంక, సురేష్ పాల్గొన్నారు.

కొండయిలో..

మండలంలోని కొండాయి, మల్యాల వరద బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలని తెలంగాణ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్ డిమాండ్ చేశారు. మంగళవారం ముంపు ప్రాంత బాధితులను పరామర్శించి బియ్యం, దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ మేరకు సుధాకర్ మాట్లాడుతూ.. ప్రభుత్వం తక్షణమే జిల్లాలో మృతి చెందిన 13 మంది కుటుంబాలకు రూ.20 లక్షలు, నష్టపోయిన ప్రతి కుటుంబానికి రూ.2లక్షలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జెల్ల ప్రభాకర్, రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యులు చిట్టి మళ్ల సమ్మయ్య, జిల్లా అధ్యక్షుడు శ్యామ్, రాష్ట్ర అధికార ప్రతినిధి నీరటి రాములు, రాష్ట్ర ఉపాధ్యక్షులు గంపల శివ, మహిళా విభాగం రాష్ట్ర నాయకురాలు వేల్పుల సమ్మక్క, రాష్ట్ర ప్రచార కార్యదర్శి ,యాదగిరి, రాష్ట్ర కార్యదర్శి ప్రవీణ్, నాగేందర్, విష్ణు పాల్గొన్నారు. **ములుగు:** గోవిందరావుపేట మండలంలోని పస్రా గ్రామంలో వరద ముంపునకు గురయిన కుటుంబాలను గుర్తించి స్థానిక ఎస్ఎస్‌వీ యూత్ సభ్యులు అండగా నిలిచారు. బాధితులకు బియ్యం, సరుకులను అందించారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు సతీష్, శేఖర్, సంపత్, సాయి, అశోక్, నవీన్, ప్రసాద్, రంజిత్, కోడి శేఖర్, శ్రీధర్, కుమార్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

ములుగు రూరల్: భారీ వర్షాలకు సర్వం కోల్పోయిన బాధిత కుటుంబాలను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని సీపీఎం పార్టీ మండల కార్యదర్శి తీగల ఆదిరెడ్డి అన్నారు. గోవిందరావుపేట మండలం ప్రాజెక్టునగర్‌లో 200 కుటుంబాలకు రూ.లక్ష విలువ గల నిత్యావసర సరుకులను అందజేశారు. పంట పొలాలలో ఇసుక మేటలతో పంటలు నష్టపోయారని ప్రభుత్వం పరిహారం ప్రకటించి రైతులను ఆదుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు చిట్టిబాబు, రాజేష్, పోషాలు, నాగరాజు, మురళి, సూర్యనారాయణ, ఉపేంద్రచారి, సీతారాముడు, తదితరులు పాల్గొన్నారు.



ఏటూరునాగారం: ఆర్డీఓకు సరుకులను అందజేస్తున్న కెనరాబ్యాంక్ యాజమాన్యం



సామగ్రి పంపిణీ చేస్తున్న నాయకులు

తునికాకు బోనస్ చెల్లించాలని ధర్నా



ధర్నా చేస్తున్న నాయకులు

వాజేడు: తునికాకు బోనస్ చెల్లించాలని కోరుతూ వ్యవసాయ కార్మిక, గిరిజన సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం మండల కేంద్రంలోని బీట్ అధికారి కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. బీట్ ఆఫీసర్ మడప వాసుకు వినతిపత్రం అందజేశారు. అనంతరం సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు దావూద్ మాట్లాడుతూ.. 2016 సంవత్సరం నుంచి తునికాకు కార్మికులకు ఇవ్వాల్సిన రూ.250 కోట్లు చెల్లించకుండా కాలయాపన చేస్తున్నట్లు ఆరోపించారు. కొన్ని జిల్లాల్లో బోనస్ చెల్లించినప్పటికీ ములుగు జిల్లాలో మాత్రం జాప్యం జరుగుతుందన్నారు. దామోదర్, కృష్ణబాబు, దేవయ్య, రమాదేవి, ముత్తయ్య, కుమారి, దేవేంద్ర, వెంకటస్వామి, సీత, లలిత, సమ్మాలు, సంతోష్ ఉన్నారు.

సమాన హక్కులు కల్పించాలి



మాట్లాడుతున్న జాడీ ఈశ్వర్

వెంకటాపురం(కె): ఏజెన్సీలో నేతకానిలకు గిరిజనులతో సమాన హక్కులు కల్పించాలని నేతకాని సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జాడీ ఈశ్వర్ అన్నారు. నేతకాని కులస్తుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ నేతకాని సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ములుగు కలెక్టర్‌కు మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఈశ్వర్ మాట్లాడుతూ.. ఏజెన్సీలో ఎన్నో సంవత్సరాలుగా గిరిజనుతో కలిసి జీవిస్తున్నామని అయినప్పటికీ నేతకానిల అధినంలో ఉన్న భూములకు హక్కులు లేకుండా పోయాయని అన్నారు. ఈ కార్యక్రమంలో చెన్నూరి నర్సయ్య, కావిరి నర్సింహరావు, దర్గం సాంబశివరావు తదితరులు ఉన్నారు.

ఉపాధిహామీ పనులపై సమావేశం



రికార్డులను పరిశీలిస్తున్న నాగపద్మజ

మంగపేట: మండలంలో నిర్వహించిన ఉపాధిహామీ పథకం పనులపై డీఆర్‌డీఓ, ఇన్‌చార్జ్ అడిషనల్ కలెక్టర్ నాగపద్మజ ఎంపీడీఓ కార్యాలయంలో సిబ్బందితో మంగళవారం రివ్యూ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలో చేపట్టిన పండ్లతోటలు, సామూహిక ఇంకుడు గుంతలు, మేకలు, గేదెల షెడ్‌ల నిర్మాణం పనుల వివరాలను ఏపీఓ చరణ్‌రాజ్, సంబంధిత టెక్నికల్, ఫీల్డ్ అసిస్టెంట్లను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయా పనులకు కూలీలకు కల్పించిన పనిదినాలకు సంబంధించిన వివరాల రికార్డులను పరిశీలించారు. అనంతరం బోరునర్సాపురంలోని హరితహారం నర్సరీ, పల్లెప్రకృతివనాన్ని సందర్శించారు. ఎంపీడీఓ శ్రీధర్, ఈజీఎస్ ఏపీఓ చరణ్‌రాజ్, టెక్నికల్, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

గ్రామ సభను రద్దు చేయండి

మంగపేట: మండలంలోని మల్లూరు గ్రామ పంచాయతీ పరిధిలోని మామిడిగూడెంలో నిర్వహించిన పెసా గ్రామ సభ తీర్మానాన్ని రద్దు చేయాలని కోరుతూ గ్రామానికి చెందిన పలువురు ఆదివాసీ గిరిజనులు మంగళవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. గ్రామ పంచాయతీ పరిధిలో మెట్టుగూడెం, మొట్లగూడెం, మల్లూరుకాలనీ, మల్లూరులోని వివిధ గిరిజన అవాస గ్రామాలు ఉండగా అందరికి సమాచారం ఇచ్చి గ్రామపంచాయతీ ఆవరణలో గ్రామసభ నిర్వహించాల్సి ఉంటుదన్నారు. కాని అధికారులు ప్రతీ పెసా గ్రామ సభను ఒక్క మామిడిగూడెంలోనే పెడుతున్నారని మెట్టుగూడెంకు చెందిన సోడె భూపతి, గండం గోపి, పెద్ది సతీష్, వర్స ప్రశాంత్, మర్రం గౌరయ్య, మంకిడి శ్రావణ్‌కుమార్, గుండం లక్ష్మీనారాయణ, బొల్లెం సతీష్, సోడె లక్ష్మినర్సు, లొడిగె రాజేష్‌లు ఆరోపించారు.

ఆరోగ్య మహిళా కేంద్రంలో వైద్యపరీక్షలు



మహిళలకు వైద్య పరీక్షలు నిర్వహించిన వైద్యాధికారి భవ్యశ్రీ

వెంకటాపురం(కె): మండల కేంద్రంలోని ఆరోగ్య మహిళా కేంద్రంలో మహిళలకు వైద్య పరీక్షలను ఎదిర వైద్యాధికారి భవ్యశ్రీ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా 97 మంది మహిళలకు వైద్య పరీక్షలను నిర్వహించి వారి వద్ద నుంచి రక్త నమూనాలను సేకరించారు. సేకరించిన రక్త నమూనాలను పరీక్షలను ములుగు ఏరియా వైద్యశాలకు పంపించినట్లు వైద్యాధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది తదితరులు ఉన్నారు.

ఓటు హక్కును తొలగించాలి

మంగపేట: షెడ్యూల్డ్ ప్రాంతంలో వలస వచ్చి అక్రమంగా ఓటు హక్కు పొందిన గిరిజనేతరుల ఓటు హక్కును తొలగించాలని అప్పటి వరకు ఏజెన్సీ ప్రాంత నియోజకవర్గాల్లో ఎన్నికలు నిలుపుదల చేయాలని ఆదివాసీ సేన మండల అధ్యక్షుడు పోలెబోయిన ఆదినారాయణ మంగళవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ విషయంపై తమ సంఘం తరుపున ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియాకు ఆదివాసీ సేన రాష్ట్ర ఉపాధ్యక్షుడు సోడె వెంకటేశ్వర్లు వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. షెడ్యూల్డ్ ప్రాంతానికి వలస వచ్చిన గిరిజనేతరులు ఓటు హక్కు పొందడం వలన స్థానిక గిరిజనులతో పాటు 1970కి పూర్వం నుంచి ఉంటున్న గిరిజనేతరుల అవకాశాలను కొల్లగొడుతున్నారని ఆరోపించారు.

మద్యం షాపుల కోసం పెసా గ్రామసభలు



మాట్లాడుతున్న పెసా కోఆర్డినేటర్ ప్రభాకర్



మద్యం షాపు ఏర్పాటుకు మద్దతు తెలుపుతున్న గ్రామస్తులు

మంగపేట: మండలంలోని పలు గ్రామాల్లో మద్యం షాపుల ఏర్పాటుకు పెసా గ్రామ కమిటీల అభిప్రాయ సేకరణ కోసం ఆయా గ్రామాల ప్రత్యేకాధికారుల అధ్యక్షతన గ్రామ సభలను మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సభలకు హాజరైన ఏటూరునాగారం ఐటీడీఏ పెసా కోఆర్డినేటర్ కొమరం ప్రభాకర్ మాట్లాడారు. ఏజెన్సీ పరిధిలోని మండలంలో ఆదివాసీ గిరిజన గ్రామాల్లో ఏ4 మద్యం షాపు ఏర్పాటు చేయడంపై ఆయా గ్రామాల్లోని పెసా గ్రామ కమిటీల ఓటర్ల అభిప్రాయం సేకరించేందుకు గ్రామ సభలను నిర్వహించినట్లు తెలిపారు. పెసా గ్రామ సభల ద్వారా ఓటర్లు వ్యక్తం చేసిన అభిప్రాయాన్ని ప్రభుత్వానికి నివేదిక అందజేస్తామని వారు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషలాఫీసర్ తుల రవి, ఎంపీడీఓ శ్రీధర్, ఎంపీఓ శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి ఎల్లస్వామి, దేవిప్రియ, కృష్ణాజీ, పెసా కోఆర్డినేటర్లు తాటి విజయ్‌బాబు, రమేష్, మాజీ ఎంపీటీసీ సభ్యులు మారబోయిన గోవర్ధన్, చౌళం వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ కోరెం వెంకటేశ్వర్లు, ఆయా గ్రామాల కుల పెద్దలు నల్లెబోయిన లక్ష్మణ్‌రావు, యాలం కాంతారావు, జెజ్జరి పెద్ద ఎల్లయ్య ఎత్తి లక్ష్మయ్యతో పాటు తదితరులు పాల్గొన్నారు.

అనుమానితులకు ఆశ్రయం ఇవ్వొద్దు



వాజేడు: గ్రామస్తులతో మాట్లాడుతున్న ఎస్సై అశోక్



వెంకటాపురం(కె): తనిఖీ చేస్తున్న పోలీసులు

వాజేడు: గ్రామాల్లో అనుమానితులకు ఆశ్రయం ఇవ్వొద్దని ఎస్సై వెంకటేశ్వర్ రావు అన్నారు. మండల పరిధిలోని ఇప్పగూడెం గ్రామంలో మంగళవారం సివిల్, సీఆర్‌పీఎఫ్ పోలీసులతో కలిసి కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. యువత గంజాయి, కోడి పందేలకు బానిస కావొద్దన్నారు. గ్రామస్తులకు ఎలాంటి సమస్యలు ఉన్నా నేరుగా పోలీసులను సంప్రదించాలని తెలిపారు. అలాగే జగన్నాథపురం జంక్షన్‌లో ఎస్సై వెంకటేశ్వర్ రావు ఆధ్వర్యంలో పోలీసులు వాహనాలను తనిఖీ చేశారు.

వెంకటాపురం(కె): మండలంలోని చొక్కాల గ్రామ సమీపంలో ఎస్సై అశోక్ ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా అనుమానిత వ్యక్తులు కనిపిస్తే వారి వద్ద నుంచి పూర్తి స్థాయి సమాచారాన్ని సేకరించి పంపిస్తున్నారు. సీఆర్‌పీఎఫ్ సిబ్బంది, సివిల్ పోలీసులు ఉన్నారు.

కొనసాగుతున్న కార్మికుల సమ్మె



వాజేడు: సమ్మెలో కార్మికులతో ఆటోయూనియన్ నాయకులు



వెంకటాపురం(కె): మాట్లాడుతున్న కృష్ణారెడ్డి

వాజేడు: ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ చేపట్టిన గ్రామ పంచాయతీ కార్మికుల సమ్మె మంగళవారం నాటికి 27వ రోజుకు చేరుకుంది. ప్రభుత్వం తమకు జీఓ 60 ద్వారా జీతాలు ఇవ్వాలని కార్మికులు డిమాండ్ చేశారు. కాగా సమ్మెకు వాజేడు మండల ఆటో యూనియన్ నాయకులు సంఘీభావం తెలిపారు.

వెంకటాపురం(కె): పంచాయతీ కార్మికుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు సూడి కృష్ణారెడ్డి అన్నారు. పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ పంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మె మంగళవారం 27వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పంచాయతీ కార్మికులను పర్మనెంట్ ఉద్యోగులగా గుర్తించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీపీఎం నాయకులు గ్యాన వాసు, సీఐటీయూ మండల కార్యదర్శి కట్ల నర్సింహాచారి, పంచాయతీ కార్మికులు రంజిత్, తాటి శ్రీను, దేవరకొండ లక్ష్మణరావు, సమ్మయ్య, సంతోష్, అనూష, సర్వేశ్వరావు, నరేష్ ఉన్నారు.

తగ్గుతున్న గణపసముద్రం చెరువు మత్తడి



గణపురం: వారం రోజుల క్రితం భారీ వర్షంతో గణపసముద్రం చెరువు మత్తడి రాత్రికి రాత్రే పెద్ద ఎత్తున పడింది. దీంతో ఉమ్మడి వరంగల్ జిల్లాలో అతి పెద్ద చెరువులలో ఒక్కటైన గణపసముద్రం చెరువు మత్తడి, కట్ట తెగిపోతుందని ప్రజలు భయాందోళనకు గురయ్యారు. గణపసముద్రం చెరువు కట్ట తెగితే అప్పటికే కొట్టుక పోయిన మోరంచపల్లి గ్రామంతో పాటు మండలంలోని పలు గ్రామాలు పూర్తిగా కొట్టుకపోయే పరిస్థితి నెలకొంది. కాని కొద్ది రోజులుగా వర్షం తగ్గుముకం పట్టడంతో గణపసముద్రం మత్తడి కేవలం ఒక్క ఫీటుతో మాత్రమే పోస్తుంది. మండలంలో ఉధృతంగా ప్రవహించిన మోరంచవాగు ప్రవాహం కూడ పూర్తిగా తగ్గ ముఖం పట్టింది.